# యువత చూపు బీఆర్ఎస్ వైపు..



గిర్మాజీపేట: ప్రతాప్‌యాదవ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

- బీజేపీవి ప్రజావ్యతిరేక విధానాలు
- మరోసారి గులాబీ పార్టీదే అధికారం
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- బీఆర్ఎస్‌లో యువకుల చేరిక
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

కరీమాబాద్, అక్టోబర్ 29: యువత బీఆర్ఎస్ వైపు చూస్తున్నదని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. కరీమాబాద్‌లో ఆదివారం పలువురు యువకులు నన్నపునేని సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ యువతకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. సుమారు 55 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ తూర్పు నియోజకవర్గంలో చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీఆర్ఎస్‌కు అన్ని వర్గాల వారు మద్దతుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు.

**బీఆర్ఎస్‌కు ఎదురులేదు..**

ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో టీఆర్ఎస్‌కు ఎదురులేదని నన్నపునేని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. పార్టీని నమ్ముకుని వచ్చిన వారికి అండగా ఉంటామన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల కుటిల రాజకీయాలు ప్రజలకు తెలుసునన్నారు. బీఆర్ఎస్ సర్కారు ప్రజల కోసం చేస్తున్న పనులను క్షేత్రస్థాయిలో వివరించాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్నే ప్రజలు మరోసారి కోరుకుంటున్నారన్నారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ యోగక్షేమాల కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని కొనియాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మంత్రి కేటీఆర్ అండదండలతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, పూజారి విజయ్. మీరిపెల్లి వినయ్, బోరిగం నర్సింగం నాయకులు మేడిది మధుసూదన్, ముష్కమల్ల సుధాకర్, మంద శ్యామ్ పాల్గొన్నారు.

**ప్రజలంతా సంక్షేమ ప్రభుత్వం వైపే..**

గిర్మాజీపేట/పోచమ్మమైదాన్: సీఎం కేసీఆర్ జనరంజక పాలనను చూసి వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయని, ప్రజలంతా సంక్షేమ ప్రభుత్వమైన బీఆర్ఎస్ వైపే ఉన్నారని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. శివనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు పెండెం శ్రీధర్, సునీల్ ఆధ్వర్యంలో నులుక మల్లికార్జున్, చిట్టిమల్ల కార్తీక్, సిరబోయిన రాజేందర్, చిలకమని దిలీప్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యెలుగం సత్యనారాయణ, వెంకటేశ్, రవికుమార్, గణేశ్, సాయినిఖిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే, 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీషా-శ్రీమాన్ సమక్షంలో రేణుకా ఎల్లమ్మతల్లి ఆలయ ఆవరణలో ప్రతాప్‌యాదవ్‌తోపాటు ధర్ములు, కుమార్, కృష్ణమూర్తి, శ్రీను, సునీల్, సది, షరీఫ్‌తోపాటు మరో 40 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వరంగల్ 12వ డివిజన్ దేశాయిపేటలో వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కావటి కవితా రాజుయాదవ్, డివిజన్ ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు సోల రాజు, యూత్ నాయకుడు రాంకి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీబీ చర్చి అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న నన్నపునేని

పోచమ్మమైదాన్, అక్టోబర్ 29: సీబీ చర్చికి నిధులు కేటాయించి ఎంతో అభివృద్ధి చేశానని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. సీబీసీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పీఆర్ సాల్మన్, కార్యవర్గ సభ్యులకు ఆదివారం ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చర్చి తనకు సెంటిమెంట్ అని, ఇందులో జరిగే ప్రతి కార్యక్రమానికి హాజరవుతుంటానన్నారు. సీబీసీ చర్చికి కూతవేటు దూరంలో, నిరుపేదల మధ్య కలెక్టరేట్ ఏర్పాటు అవుతున్నదని, దీనివల్ల పరిసర ప్రాంతాల ప్రజల ఆస్తి విలువ పెరుగుతుందన్నారు. ఇకనుంచి లేబర్‌కాలనీ ధనవంతుల కాలనీ కానుందని చెప్పారు. యేసయ్య ఆశీర్వాదంతోపాటు సంఘస్తులందరీ ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ తనకు ఉండాలన్నారు. కార్యక్రమంలో చర్చి ఫాస్టర్ బాబ్జి, ఫాస్టర్లు, మతపెద్దలు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

**18వ డివిజన్ టీఆర్టీ కాలనీలో..**

వరంగల్ 18వ డివిజన్ టీఆర్టీ కాలనీలో శనివారం రాత్రి జరిగిన గ్యార్మీ వేడుకలను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ రాజేందర్, డివిజన్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



భాంజీపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

# ప్రతిపక్షాలవి చిల్లర వేషాలు

- ఓట్ల కోసం దిగజారుడు మాటలు
- విపక్ష నాయకులు మధ్యలోనే పారిపోతారు
- పథకాలు ఆపాలంటున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం

నర్సంపేట రూరల్, అక్టోబర్ 29: ప్రతిపక్షాలవి చిల్లర వేషాలని, వారు చివరి వరకు నిలబడరని, మధ్యలోనే పారిపోతారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. పట్టణంలోని సర్వాపురంలో 4, 5, 6, 16వ వార్డుల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలన్నారు. ఎప్పటికీ ప్రజలకు అండగా ఉండేది బీఆర్ఎస్సే అన్నారు. గత ఎన్నికల్లో సర్వాపురం గ్రామం తనకు అత్యధిక మెజార్టీ అందించిందని, గ్రామ రుణం తీర్చుకోవడానికి ఇదే గ్రామ శివారులో జిల్లాస్థాయి ప్రభుత్వ దవాఖానను నిర్మిస్తున్నట్లు తెలిపారు. సర్వాపురం నేడు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. భవిష్యత్‌లో కూడా ఈ గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొస్తాని హామీ ఇచ్చారు. నర్సంపేట వ్యవసాయ అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని, ధాన్యం ఉత్పత్తి పెరిగిందని, గోదాముల నిర్మాణంతోపాటు సబ్సిడీ రుణాలు, రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు లు పైలట్ ప్రాజెక్టులు తీసుకొచ్చినట్లు చెప్పారు. నర్సంపేటకు మెడికల్ కళాశాల, టీ డయాగ్నొస్టిక్ సెంటర్‌తోపాటు జిల్లాస్థాయి ఆస్పత్రిని తీసుకొచ్చినట్లు చెప్పారు. గతంలో తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపారని, ఈసారి కూడా అసెంబ్లీకి పంపిస్తే మిగిలిన పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, కౌన్సిలర్లు శీలం రాంబాబు, రామసహాయం శ్రీదేవి, వేల్పుకొండ రాజు, ముఖ్య నాయకులు గుంటి కిషన్, వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మండల శ్రీనివాస్, గోనె యువరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి**

ఓట్ల కోసం చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలని పెద్ది కోరారు. భాంజీపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలను ఆపాలని కేసులు పెడుతున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో పల్లెలకు రోడ్లు, రైతు వేదికలు, పల్లె దవాఖానలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతిపక్ష నేతలు ఐదేళ్ల నుంచి ప్రజలకు దూరంగా ఉండి ఎన్నికలు రాగానే ఓట్ల కోసం వస్తున్నారని విమర్శించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యానారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జీలు మోతె పద్మనాభరెడ్డి, భూక్యా వీరన్న, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, కొడారి రవన్న, కడారి కుమారస్వామి, తాళ్లపెల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, కందుల రాజిరెడ్డి పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

ఖానాపురం: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. కొడ్తిమాట్‌తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పథకాలు రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యుడు గుగులోత్ శ్రీను, దేవేందర్, వీరన్న, లాలు, వెంకన్న, గోప్య, బీమ్లా, వినోద్‌తోపాటు మరో 30 మంది చేరారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, ఎంపీపీ ప్రకాశ్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటనర్సయ్య పాల్గొన్నారు.


# యువత బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

- ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- 30 మంది యువకులు పార్టీలో చేరిక

శాయంపేట, అక్టోబర్ 29: బీఆర్ఎస్‌కు యువత అండగా నిలవాలని ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. క్యాంపు కార్యాలయంలో ఆదివారం శాయంపేటకు చెంది 30 మంది యూత్ నాయకులు చెల్పూరి బంటి, కందికొండ వికాస్, ఎండీ సమీర్, ఎండీ కమూర్, క్యాతం పవన్, బాసాని సాయి, మనికేశ్, అరుణ్, శివ, విఘ్నేశ్, మామిడి సాయి, శేఖర్, విరాట్, మెండు నితిన్, వికాస్, శశికుమార్, జి.నితిన్, అరిక సాయి, మామిడి చందు, బైరి రాజకుమార్, పి.అఖిల్, ఎం.నితిన్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యే గండ్ర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే యువతకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వరంగంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ చేసినట్లు చెప్పారు. ప్రైవేటు రంగంలో లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సీఎం కేసీఆర్ పథకాలను అమలు చేస్తూ అండగా నిలిచారన్నారు. అభివృద్ధి చేయడంతోపాటు సంక్షేమాన్ని సమాంతరంగా తీసుకెళ్లిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతులను రాజు చేయడంలో కేసీఆర్ సర్కారు సఫలమైందన్నారు.

**పండుగలా వ్యవసాయం**

రాష్ట్రంలో వ్యవసాయాన్ని బీఆర్ఎస్ సర్కారు పండుగగా మార్చిందని ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యే గండ్ర అన్నారు. రైతులు కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నారన్నారు. మళ్లీ గెలిచి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమన్నారు. కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మహిళలకు జీవనభృతి, అర్హులైన కుటుంబాలకు ఉచితంగా బీమా సౌకర్యం కల్పిస్తారన్నారు. వంట గ్యాస్ సిలిండర్ రూ. 400లకే అందిస్తామన్నారు. చెప్పిందే చేయడం.. చేసేదే చెప్పడం ముఖ్యమంత్రి కేసీఆర్ నైజమన్నారు. సంకల్ప బలంతో రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చేందుకు కష్టపడి పని చేస్తున్న కేసీఆర్‌కు మరోసారి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నందం, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ సర్పంచ్ వల్పదాస్ చంద్రమౌళి, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, గ్రామ అధ్యక్షుడు రాజేందర్, శంకరాచారి, యూత్ నాయకులు శ్రీరామోజు ప్రదీప్‌కుమార్, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ సారయ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి